Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 29] AMARAVATI, WEDNESDAY, 24th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th July, 2019.

## L. A. BILL No. 29 of 2019

**A BILL TO PROVIDE CROP LOAN FROM THE STATE OR CENTRAL GOVERNMENT OR CO-OPERATIVE SOCIETY OR SCHEDULED BANK OR OTHER FINANCIAL INSTITUTIONS OWNED CONTROLLED OR MANAGED BY THE STATE GOVERNMENT OR CENTRAL GOVERNMENT AND CROP INSURANCE, CROP DAMAGES OR ANY OTHER BENEFITS OR FACILITIES BY THE GOVERNMENT TO THE CULTIVATORS OF AGRICULTURAL LAND THROUGH CROP CULTIVATORS RIGHTS CARD WITHOUT EFFECTING THE RIGHTS OF THE OWNER OF THE LAND AND FOR MATTERS CONNECTED THEREWITH AND INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of Republic of India, as follows:

## CHAPTER - I
## PRELIMINARY

1. (1) This bill may be called the Andhra Pradesh Crop Cultivator Rights Bill, 2019. Short title, extent and commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the Government may, by notification, appoint.

Definitions. **2.** In this bill, unless the context otherwise requires:

(1) "Agricultural Land" means land, which is used or is capable of being used for the purposes of agriculture crop, other than Government Land or land assigned by the Government to the poor for agricultural purpose;

(2) "Agricultural Year" means the year commencing from the 1st day of June to 31st of May of next year;

(3) "Authorised officer" means Village Revenue Officer working in Village Secretariat;

(4) "Crop" includes; -

(i) all crops of food grains, pulses, oil seeds, vegetables, cotton, chillies, grass, tobacco.

(ii) Any crop as may be notified by the Government from time to time.

(5) "Crop Cultivator Rights Card" means the agreement between the land owner and cultivator for a period of eleven months countersigned by the Village Revenue Officer in the Village Secretariat;

(6) "Government" means the State Government of Andhra Pradesh;

(7) "Agreement" means agreement for cultivation of agricultural land between the Land owner and the cultivator agreed in the form of "crop cultivator rights card";

(8) "Agreement Amount" means any consideration in cash or kind or both payable by the Cultivator to the Land Owner as per their mutual agreement;

(9) "Cultivator" means a person who cultivates the agriculture land by entering into an agreement with the land owner for agriculture, either on payment of rent or any other means of consideration without exclusive possession, for a period of 11 months and whose name is not recorded in any of the revenue records in respect of that agreement land;

(10) "Land Owner" means the Owner of the land or the Authorised agent of the Owner of the land who consents the Cultivator for cultivation of his land;

(11) "Prescribed" means prescribed by rules made by the Government under this bill;

(12) "Notification" means the notification published in the Andhra Pradesh Gazette or the District Gazette and the word 'notified' shall be construed accordingly.

(13) The words and phrases which are used but not defined in this Act shall have same meaning as provided in the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books Act, 1971. Act No. 26 of 1971.

## CHAPTER-II

## EXECUTION OF AGREEMENT

Execution of Agreement.

**3.** (1) All agreements of agricultural land between the land owner and the cultivator shall be made as per the provisions of this bill.

(2) The agreement shall be in the form of Crop Cultivator Rights Card as prescribed.

(3) The agreement in the form of Crop Cultivator Rights Card shall contain the following terms and conditions namely: -

(a) The names of the Land Owner and Cultivator.

(b) Survey number, boundaries, location of agreement land;

(c) The duration of the Agreement period shall be eleven months.

(d) The Cultivator shall not to acquire any right over the property other than those set forth in this Act or mentioned in the Crop Cultivator Rights Card.

Rights and responsibilities of the Land Owner.

**4.** The Land Owner:

(a) Shall have the land reverted back on the expiry of the agreement period without any encumbrances.

(b) Shall put the Cultivator in possession of the agricultural land on the first day of the agreement and shall not interfere with his possession and enjoyment thereof so long as the Cultivator complies with the terms of the agreement.

(c) Shall have the right to terminate the Agreement only if the Cultivator fails to comply with the terms of the agreement, by giving two months advance written notice to the Cultivator.

(d) Shall have the right to alienate the agreement land but such alienation shall not affect the right of Cultivator to possess and enjoy the agricultural land during the agreement period.

(e) Shall be entitled for loans other than crop loan on the agreement land.

Rights and responsibilities of the Cultivator.

**5.** The Cultivator:

(a) Shall be entitled for an undisturbed possession of the agricultural land for the complete agreement period irre spective of any change in ownership of the said land during the period of agreement.

(b) Shall be entitled to obtain crop loan on the agreement land from the State or Central Government or Co-operative society or Scheduled Bank or any other Financial Institution owned, controlled or managed by the State or Central Government.

(c) Shall be entitled to obtain crop insurance crop damages or any other benefits or facilities provided to the Cultivators by the Government as notified.

(d) Shall vacate the agricultural land immediately at the end of the term of the agreement without any encumbrances.

(e) The Cultivator shall not create any charge or interest or liability during the agreement period.

(f) Shall not be entitled for any compensation for any improvement or development made on the agreement land from the Land Owner, unless otherwise agreed by the Land Owner and Cultivator:

(g) Shall pay the Agreement amount within the time as mutually agreed with the Land Owner.

(h) Shall use the land only for agricultural purposes, and shall not cause any damage to the land and any other immovable property on the land.

(i) Shall not have any right to the agreement land other than those specifically agreed notwithstanding in anything contained in any other Act.

(j) Shall pay crop loan borrowed from the Banks or Financial institutions after harvest of the crop.

(k) S.C., S.T., B.C. and Minority cultivators will also be entitled to "Rythu Bharosa" scheme in addition to land owners.

**6.** No changes to be made in the Revenue records by any official on the entries already available in the land records based on the agreement with respect to ownership of the land. Obligation of Government.

**7.** (1) This Crop Cultivator Rights Card is sufficient for the Cultivator to obtain crop loan. The banker shall sanction and disburse crop loan without insisting any other documents from the holder of this Crop Cultivator Rights Card. Bankers Obligation.

(2) Bankers shall not attach the scheduled land for recovery of any due of the Cultivator.

**8.** Duties of the Village Secretariat: Duties of the Village Secrertariat.

(a) the Authorised officer in the Village Secretariat shall countersign the Crop Cultivator Rights Card and shall handover to the Cultivator with a copy to the Land Owner within (3) days from the date of intimation of the Cultivator intention.

(b) shall maintain the register prescribed for this purpose containing all the agreements received.

(c) shall ensure all the benefits viz.,Input subsidy, Insurance, Rythu Bharosa if eligible, Crop loan etc., of the agricultural land taken on agreement applicable to the Cultivators.

(d) shall receive grievances, if any and redress them within (7) days.

Applicability in the Schedule Areas.

**9.** This bill shall apply to Cultivators who belong to Scheduled Tribes only notified within the Scheduled Areas of the State of Andhra Pradesh.

1st Appellate Authority.

**10.** Any person aggrieved by the decision of the Village Secretariat may prefer 1st Appeal to the Tahsildar of the concerned Mandal in the prescribed manner and the, Appellate authority shall dispose of the appeal by summary enquiry within (7) days.

2nd Appelate Authority.

**11.** Any person aggrieved by the decision of the 1st Appellate authority may prefer 2nd Appeal to Sub Collector/Revenue Divisional Officer of the concerned Revenue Division in the prescribed manner and the Appellate authority shall dispose of the appeal by summary enquiry within (7) days.

Revision Authority..

**12.** Any person aggrieved by the decision of the 2nd appellate authority may prefer revision to the Joint Collector of the concerned District in the prescribed manner and the Appellate authority shall dispose of the Appeal by summary enquiry within (7) days.

District Level Stake Holder Meeting.

**13.** The District Collector of the respective district shall conduct a meeting with all stake holders such as representatives of cultivators, bankers, land owners, revenue and agricultural officials of the district before commencement of crop year. Further such meetings shall be conducted periodically during the crop year to review the implementation of the provisions of the Act. The District Collector shall submit a report to the Nodal Agency on conduct of said meetings.

Nodal Agency.

**14.** The Chief Commissioner of Land Administration shall be the Nodal Agency for the purpose of this bill and the Agency may issue such orders and instructions as may be necessary to implement the provisions of the Act and the rules made thereunder and to achieve the object of the Act from time to time.

Protection of action taken in Good faith.

**15.** (1) No suit, prosecution or other legal proceedings shall lie against any person, officer or authority for anything which is in good faith done or intended to be done in pursuance of this bill or any rules made thereunder.

(2) No suit or other legal proceedings shall lie against the Government for any damage caused or likely to be caused or for any injury suffered or likely to be suffered, by virtue of any provision of this Act, or for anything which is in good faith or intended to be done in pursuance of this Act, or any rules made thereunder.

**16.** No decision made or order passed by any Officer or Authority or the Government under this Act, shall be called in question before a Civil Court in any suit, application or other proceeding and no injunction shall be granted by any Court in respect of any proceeding taken or about to be taken by such Officer or Authority or Government in pursuance of any power conferred by or under this Act. Bar of Jurisdiction

**17.** The provisions of this bill, shall have effect on other laws not withstanding anything to the contrary contained in any other law for the time being in force, except the Andhra Pradesh Scheduled Areas Land Transfer Regulation, 1959. Act to overide other laws. Regulation No.1 of 1959.

**18.** If any doubt or difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by general or special order do anything not inconsistent with such provisions which appears to it to be necessary or expedient for the purpose of removing the difficulty: Power to remove difficulty.

Provided that no such order shall be made after the expiry of a period of two years from the date of commencement of this bill.

**19.** (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this bill. Power to make rules.

(2) Every rule made under this bill shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature of the State agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

**.20.** (1) The Andhra Pradesh Land Licensed Cultivators Act, 2011 is hereby repealed. Repeal and Saving.

(2) The Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956 shall be repealed duly following the procedure. Act No. 18 of 2011.

(3) On such repeal the provisions of sections 8 and 18 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply. Act No. 18 of 1956.

## STATEMENT OF OBJECTS AND REASONS

Even today most of the families in Andhra Pradesh are depending on agriculture. As developing state there are so many changes in agriculture sector have taken place. In Andhra Pradesh most of the big and small formers succeeded in switchover their successors to white collar jobs and reputed professions. The remaining agriculture labors who are solely dependent on agriculture are cultivating the lands by way of lease. Such cultivators are neither financially sound nor getting any support from the government in cultivation of the lands due to not identified as the cultivator. These cultivators who do not have owned agricultural land and purely depending upon the other land owners who are actually not in cultivation are facing so many problems in farming. They are not getting crop loan input subsidy, crop insurance etc. No longer are they able to continue in cultivation of the agriculture lands, if the same situation is continued and may lead to severe disaster in agricultural sector directly and all other sectors indirectly.

In order to avoid the above hurdles faced by the Cultivators and also to create confidence among the Land owners about their title over the lands owned by them, there is a need to make an act to provide crop loan from the State or Central Government or co-operative society or scheduled bank or other financial institutions owned controlled or managed by the state Government or Central Government and Crop Insurance, Compensation on Crop damages, Input subsidy or any other benefits or facilities provided by the Government from time to time to the Cultivator on the agricultural land taken on agreement for a period of eleven months with the Land Owner while providing **Crop Cultivator Rights Card** without effecting the title of the Land Owner on the agreement land and for matters connected therewith and incidental thereto.

**PILLI SUBHASH CHANDRA BOSE,**
DEPUTY CHIEF MINISTER
REVENUE, REGISTRATION & STAMPS.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Crop Cultivator Rights Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PILLI SUBHASH CHANDRA BOSE,**
DEPUTY CHIEF MINISTER
REVENUE, REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 29వ శాసనసభ బిల్లు

**భూయజమాని హక్కులకు భంగము కలుగకుండా పంట సాగుదారుల హక్కుల కార్డు ద్వారా వ్యవసాయ భూమి సాగుదారులకు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము నుండి లేదా సహకార సొసైటీ, లేదా షెడ్యూల్డ్ బ్యాంకు లేదా రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వము యాజమాన్యం వహించి, నియంత్రించి లేదా నిర్వహించిన ఇతర ఆర్థిక సంస్థల నుండి పంట రుణమును మరియు ప్రభుత్వముచే పంట బీమా, పంట నష్టములపై నష్ట పరిహారము లేదా ఇతర ప్రయోజనములు లేదా సదుపాయములను కల్పించుటకు మరియు అందుకు సంబంధించిన మరియు అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - 1

### ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(1) "వ్యవసాయ భూమి" అనగా ప్రభుత్వ భూమి లేక వ్యవసాయ ప్రయోజనముల కొరకు పేదవారికి ప్రభుత్వముచే అసైను చేయబడిన భూమి కానట్టి, వ్యవసాయ పంట ప్రయోజనాల కొరకు ఉపయోగించు లేక ఉపయోగించుటకు వీలైన భూమి అని అర్థము;

(2) "వ్యవసాయ సంవత్సరము" అనగా జూన్ మొదటి తేదీన ప్రారంభమై తరువాతి సంవత్సరము మే, 31వ తేదీ వరకు అని అర్థము;

(3) "అధీకృత అధికారి" అనగా గ్రామ సచివాలయములో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారి అని అర్థము;

(4) "పంట" అను పదములో;-

(i) ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ప్రత్తి, మిరపకాయలు, గడ్డి, పొగాకు.

(ii) ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచించబడు ఏదేని పంట; చేరియుండును.

(5) "పంట సాగుదారు హక్కుల కార్డు" అనగా గ్రామ పంచాయితీలోని గ్రామ రెవెన్యూ అధికారిచే ధృవీకరణ సంతకము చేయబడి పదకొండు నెలల కాలావధి భూయజమాని మరియు సాగుదారుకు మధ్య కరారు అని అర్థము;

(6) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(7) "కరారు" అనగా "పంట సాగుదారు హక్కుల కార్డు" ప్రరూపములో భూయజమాని మరియు సాగుదారు మధ్య వ్యవసాయ భూమిసాగు కొరకు కరారు అని అర్థము;

(8) "కరారు మొత్తము" అనగా పరస్పర ఒప్పందం ప్రకారము భూయజమానికి సాగుదారు నగదు లేదా వస్తు రూపములో చెల్లించదగు ఏదేని ప్రతిఫలము అని అర్థము;

(9) "సాగుదారు" అనగా 11 నెలల కాలావధికి ప్రత్యేక స్వాధీనం లేకుండా అద్దె లేదా ఇతర విధమైన ప్రతిఫలం చెల్లింపుపై వ్యవసాయం కొరకు భూయజమానితో కరారు కుదుర్చుకొనుట ద్వారా వ్యవసాయ భూమిని సాగుచేయునట్టి మరియు కరారు భూమికి సంబంధించి ఏవిధమైన రెవిన్యూ రికార్డులలో పేరు నమోదు చేయబడనట్టి వ్యక్తి అని అర్థము;

(10) "భూయజమాని" అనగా తన భూమిని సాగుదారు సాగుచేయుటకై సమ్మతిని తెలియజేయు భూయజమాని లేదా భూయజమాని యొక్క అధీకృత ఏజెంటు అని అర్థము;

(11) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద ప్రభుత్వముచే చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(12) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటు లేదా జిల్లా గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు 'అధిసూచిత' అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(13) ఈ చట్టములో ఉపయోగించబడినట్టి, అయితే నిర్వచించబడని పదములు మరియు పద సముదాయములు ఆంధ్రప్రదేశ్ భూమిపై హక్కుల రికార్డు మరియు పట్టాదారు పాసుపుస్తకముల చట్టము, 1971లో ఇవ్వబడిన అర్థమునే కలిగియుండవలెను. (1971లో 26వ చట్టము.)

## అధ్యాయము - 2

## కౌలు నిర్వహణ

కరారు అమలు.

3. (1) భూయజమాని మరియు సాగుదారు మధ్య కుదిరిన అన్ని వ్యవసాయ భూమి కరారులు ఈ చట్టములోని నిబంధనల ప్రకారం చేయబడవలెను.

(2) అట్టి కరారు, విహితపరచినట్లుగా పంట సాగుదారు హక్కుల కార్డు ప్రరూపంలో ఉండవలెను.

(3) పంట సాగుదారు హక్కుల కార్డు ప్రరూపంలోని కరారు ఈ క్రింది షరతులు మరియు నిబంధనలను కలిగి ఉండవలెను. అవి ఏవనగా:-

(ఎ) భూయజమాని మరియు సాగుదారు పేర్లు

(బి) సర్వే సంఖ్య, సరిహద్దులు, కరారు భూమి ఉన్న ప్రదేశం.

(సి) కరారు కాలావధి పదకొండు నెలల కాలం పాటు ఉండవలెను.

(డి) సాగుదారు, ఈ చట్టములో పేర్కొన్నట్టి లేదా పంట సాగుదారు హక్కుల కార్డులో పేర్కొన్నట్టివి కాకుండా ఏవేని ఇతర ఆస్తిపై ఎట్టి హక్కు పొందరాదు.

4. భూయజమాని:

భూ యజమాని హక్కులు మరియు బాధ్యతలు.

(ఎ) కరారు కాలావధి ముగిసిన మీదట ఏ విధమైన తాకట్టు భారం లేకుండా భూమిని తిరిగి వెనుకకు తీసుకోవలెను.

(బి) కరారు మొదటి దినముననే సాగుదారుకు వ్యవసాయ భూమి స్వాధీనంలో ఉంచవలెను. మరియు సాగుదారు అట్టి షరతులు పాటించినంత వరకు అతని స్వాధీనము మరియు అనుభవించుటలో జోక్యం చేసుకొనరాదు.

(సి) కరారులోని షరతులను సాగుదారు పాటించుటలో విఫలమైనట్లయితే, అతనికి రెండు నెలల ముందుగా నోటీసును ఇచ్చుట ద్వారా మాత్రమే అట్టి కరారును రద్దుచేయు హక్కును కలిగి ఉండవలెను.

(డి) కరారు భూమిని అన్యాక్రాంతం చేయు హక్కును కలిగి ఉండవలెను. అయితే, అట్టి అన్యాక్రాంతం కరారు కాలావధి సమయంలో వ్యవసాయ భూమిని కలిగి ఉండి మరియు అనుభవించే సాగుదారు హక్కుకు భంగం కలుగరాదు.

(ఇ) కరారు భూమిపై పంట రుణం కాకుండా ఇతర ఏవిధమైన రుణాలను పొందుటకు అర్హత కలిగి ఉందరు.

5. సాగుదారు:

సాగుదారు హక్కులు మరియు బాధ్యతలు.

(ఎ) కరారు కాలావధి సమయములో సదరు యాజమాన్యంలోని ఏదేని మార్పుతో సంబంధం లేకుండా కౌలు కాలావధి అట్టి కరారు పూర్తి కాలావధికి సదరు వ్యవసాయ భూమి నిరాటంకముగా కలిగి ఉండుటకు హక్కుదారుగా ఉండును.

(బి) రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము లేదా సహకార సంఘం లేదా షెడ్యూల్డు బ్యాంకు లేదా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వంచే యాజమాన్యం వహించి, నియంత్రించబడి లేదా నిర్వహించబడిన ఏదేని ఇతర ఆర్థిక సంస్థ నుండి కరారు భూమిపై పంట రుణమును పొందుటకు హక్కు కలిగి ఉండవలెను.

(సి) పంట నష్టాలకు అర్హత ఉన్నట్లయితే, రైతు భరోసా పంట బీమాను లేదా అధిసూచించబడినట్లుగా ప్రభుత్వముచే సాగుదారులకు కల్పించబడిన ఏవేని ఇతర ప్రయోజనములు లేదా సదుపాయములను పొందుటకు హక్కు కలిగి ఉండవలెను.

(డి) ఏ విధమైన తాకట్టు భారం లేకుండా కరారు గడువు సమాప్తి నాటికి వెంటనే వ్యవసాయ భూమిని ఖాళీ చేయవలెను.

(ఇ) సాగుదారు, కరారు కాలావధిలో ఛార్జి లేదా వడ్డీ లేదా బాధ్యతను సృష్టించకూడదు.

(ఎఫ్) భూయజమాని మరియు సాగుదారు మధ్య ఇతర విధముగా కరారు జరిగిననే తప్ప భూయజమాని నుండి అట్టి కరారుపై ఏదేని మెరుగుదల లేదా అభివృద్ధి చేసినందుకు గాను ఎట్టి నష్టపరిహారమునకు అర్హత కలిగి ఉందరు.

(జి) భూయజమానితో పరస్పరం కరారు చేసుకొన్న సమయంలోగా కరారు మొత్తమును చెల్లించవలెను.

(హెచ్) వ్యవసాయ ప్రయోజనములకు మాత్రమే భూమిని ఉపయోగించవలెను మరియు అట్టి భూమి మరియు అందులోని ఇతర స్థిరాస్తులకు ఏవిధమైన నష్టాన్ని కలిగించరాదు.

(ఐ) ఏదేని ఇతర చట్టములో ఏమి ఉన్నప్పటికీ నిర్దిష్టముగా కరారు చేసుకున్నవి కాకుండా కరారు భూమిపై ఏవిధమైన హక్కును కలిగి ఉండరాదు.

(జె) పంటకోత తరువాత బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుండి తీసుకున్న పంట రుణాన్ని చెల్లించవలెను.

ప్రభుత్వ బాధ్యత.

6. భూమి యాజమాన్యానికి సంబంధించి కరారుపై ఆధారపడిన భూమి రికార్డులలో ఇప్పటికే లభ్యంగా ఉన్నట్టి నమోదులపై ఏ అధికారిచే రెవెన్యూ రికార్డులలో ఎట్టి మార్పులను చేయకూడదు.

బ్యాంకర్ల బాధ్యత.

7. (1) పంట రుణం పొందడానికై సాగుదారుకు ఈ పంట సాగుదారు హక్కుల కార్డు సరిపోతుంది. ఈ పంట సాగుదారు హక్కుల కార్డుదారు నుండి ఏ విధమైన ఇతర పత్రములకు పట్టుబట్టకుండా బ్యాంకరు పంటరుణాన్ని మంజూరుచేసి బట్వాడా చేయవలెను.

(2) సాగుదారు నుండి ఏదేని బాకీని రాబట్టడానికై బ్యాంకర్లు షెడ్యూల్డు భూమిని జప్తు చేయరాదు.

గ్రామ సచివాలయ విధులు.

8. గ్రామ సచివాలయ విధులు:

(ఎ) గ్రామ సచివాలయంలోని ప్రాధీకృత అధికారి పంట సాగుదారు హక్కుల కార్డుపై ధృవీకరణ సంతకం చేయవలెను. మరియు దాని నకలును, సాగుదారు ఉద్దేశ్యాన్ని తెలియచేసిన తేదీనుండి (3) దినములలోగా భూ యజమానికి అందచేయవలెను.

(బి) దీని నిమిత్తం, స్వీకరించిన అన్ని కరారులను కలిగి ఉన్నట్టి విహితపరచబడిన రిజిష్టరును నిర్వహించవలెను.

(సి) అన్ని ప్రయోజనాలను, అంటే ఇన్‌పుట్ సబ్సిడీ బీమా, అర్హత కలిగి ఉన్నట్లయితే రైతు భరోసా కరారుపై తీసుకున్నట్టి వ్యవసాయ భూమికి పంట రుణం మొదలైన వాటిని సాగుదారులకు వర్తింపచేసేలా చూడవలెను.

(డి) ఇబ్బందులు ఏవైనా ఉన్నట్లయితే, వాటిని విచారించి (7) దినములలోగా వాటిని పరిష్కరించవలెను.

అనుసూచిత ప్రాంతాలలో వర్తింపచేయడం.

9. ఈ చట్టము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అధిసూచించబడిన అనుసూచిత ప్రాంతాలలో ఉన్నట్టి షెడ్యూల్డు తెగలకు చెందిన సాగుదారులకు మాత్రమే వర్తింపచేయవలెను.

1వ అపిలేటు ప్రాధికారి.

10. గ్రామ సచివాలయంకు నిర్ణయము ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, విహితపరచబడునట్టి రీతిలో సంబంధిత మండల తహశీల్దారుకు మొదటి అపీలును తీసుకొనవచ్చును. మరియు అట్టి అపిలేటు ప్రాధికార సంస్థ సంక్షిప్త విచారణ ద్వారా (7) దినములలోగా అట్టి అపీలును పరిష్కరించవలెను.

11. 1వ అపిలేటు ప్రాధికారి నిర్ణయము ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి విహితపరచబడునట్టి రీతిలో సంబంధిత రెవెన్యూ డివిజనుకు చెందిన సబ్-కలెక్టరు/రెవెన్యూ డివిజనల్ అధికారి 2వ అపీలును దాఖలు చేసుకొనవచ్చును మరియు అట్టి అపిలేటు ప్రాధికార సంస్థ సంక్షిప్త విచారణ ద్వారా (7) దినములలోగా అట్టి అపీలును పరిష్కరించవలెను. 2వ అపిలేటు ప్రాధికారి.

12. 2వ అపిలేటు ప్రాధికారి నిర్ణయము ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి విహితపరచబడిన రీతిలో సంబంధిత జిల్లా జాయింటు కలెక్టరుకు రివిజనును దాఖలు చేసుకొనవచ్చును మరియు అట్టి అపిలేటు ప్రాధికార సంస్థ సంక్షిప్త విచారణద్వారా (7) దినములలో అట్టి అపీలును పరిష్కరించవలెను. రివిజను ప్రాధికారి.

13. సంబంధిత జిల్లాకు చెందిన కలెక్టరు, పంట సంవత్సరము ప్రారంభంలో ముందుగా సాగుదారుల ప్రతినిధులు, బ్యాంకర్లు భూయజమానులు జిల్లాకు చెందిన రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారుల వంటి స్టేక్ హోల్డర్లందరితో ఒక సమావేశమును నిర్వహించవలెను. అంతేకాకుండా, అట్టి సమావేశములను, ఈ చట్టపు నిబంధనల అమలును సమీక్షించుటకు గాను పంట సంవత్సరములో నియతకాలికంగా నిర్వహించవలెను. జిల్లా కలెక్టరు సదరు సమావేశాల నిర్వహణపై నోడల్ ఏజెన్సీకి ఒక నివేదికను సమర్పించవలెను. జిల్లాస్థాయి స్టేక్ హోల్డర్ల సమావేశం.

14. ఈ చట్టము నిమిత్తము భూపరిపాలనా ప్రధాన కమీషనరు నోడల్ ఏజెన్సీగా ఉండును. ఈ చట్టము మరియు దాని క్రింద చేయబడిన నియమములలోని నిబంధనలను అమలుపరచుటకు మరియు ఈ చట్టము యొక్క లక్ష్యమును సాధించుటకు, ఏజెన్సీ ఆయా సమయములందు అవసరమైనట్టి ఉత్తరువులను మరియు సూచనలను జారీచేయవచ్చును. నోడల్ ఏజెన్సీ.

15. (1) ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన నియమముల క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనిపై నైనను ఎవరేని వ్యక్తి, అధికారి లేక ప్రాధికారిపై ఎటువంటి దావా, అభియోగము లేక ఇతర శాసనిక ప్రొసీడింగులు ఉండవు. సద్భావముతో చేసిన చర్యకు రక్షణ.

(2) ఈ చట్టములోని ఏదేని నిబంధన లేదా ఈ చట్టము లేదా దాని క్రింద చేసిన ఏవేని నియమములను పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేని రీత్యానైననూ కలిగిన ఏదేని నష్టము లేదా కలుగచేయబడు నష్టము లేదా కలిగిన హాని లేదా కలగబోవు హానికిగాను ప్రభుత్వముపై ఏవిధమైన లేదా ఇతర న్యాయపరమైన ప్రొసీడింగులను దాఖలు చేయరాదు.

16. ఈ చట్టము క్రింద ఎవరేని అధికారి లేదా ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వము చేసిన నిర్ణయము లేదా జారీ చేసిన ఉత్తరువును ఏదేని దావా, దరఖాస్తు లేదా ఇతర ప్రొసీడింగు ద్వారా సివిలు న్యాయస్థానములో ప్రశ్నించరాదు మరియు ఈ చట్టముచే లేదా క్రింద ఒసగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని అట్టి అధికారి లేదా ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వము తీసుకొనిన లేదా తీసుకొనబోవు ఏదేని ప్రొసీడింగుకు సంబంధించి ఏదేని న్యాయస్థానము నిషేధ ఉత్తరువును మంజూరు చేయరాదు. అధికారితా పరిధికి అడ్డంకి.

17. ఈ చట్టములోని నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతముల భూమి బదిలీ వినియమము, 1959 తప్ప ప్రస్తుతమున్నట్టి ఏదేని ఇతర చట్టములో ఉన్నదానికి విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికినీ అమలును కలిగియుండును. చట్టము ఇతర శాసనములను అధిగమించుట. 1959లోని 1వ వినియమము.

చిక్కులను తొలగించుటకు అధికారము.

18. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని సందేహము లేదా చిక్కు ఉత్పన్నమైనచో ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి, సదరు చిక్కును తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఉపయుక్తమని తోచునట్టి నిబంధనలను సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రభుత్వము చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అట్టి ఉత్తరువు ఏదీ చేయరాదు.

నియమములు చేయుటకు అధికారములు.

19. (1) ఈ చట్టము యొక్క అన్నీ లేదా ఏవేని ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

రద్దు మరియు వ్యావృత్తి. 2011లో 18వ చట్టము. 1956లో 18వ చట్టము.

20. (1) ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్సును పొందిన వ్యవసాయదారుల చట్టము, 2011 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

(2) ఈ క్రింది కార్యవిధానమును యథాక్రమముగా పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) కౌలు చట్టము, 1956 రద్దు చేయబడవలెను.

(3) అట్టి రద్దు చేయబడిన మీదట ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891లోని 8 మరియు 18 పరిచ్ఛేదముల నిబంధనలు వర్తించును.

## ఉద్దేశాలు - కారణాలు

ఈ రోజుకి కూడా ఆంధ్రప్రదేశ్‌లోని అత్యధిక కుటుంబాలు వ్యవసాయం పైనే ఆధారపడుతున్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నందున వ్యవసాయరంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద మరియు చిన్న రైతులు చాలావరకు తమ వారసులను వైట్‌కాలర్ ఉద్యోగాలకు మరియు పేరొందిన వృత్తులకు పంపించుటలో సఫలీకృతులయ్యారు. పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడిన మిగిలిన వ్యవసాయ కార్మికులు కౌలుద్వారా భూములను సాగుచేసుకొంటున్నారు. అట్టి సాగుదారులు, తమను సాగుదారుగా గుర్తింపులేని కారణముగా వారు ఆర్థికముగా పటిష్టవంతముగా లేకపోవడమే కాకుండా వ్యవసాయంలో ప్రభుత్వము నుండి ఏవిధమైన సహాయాన్ని పొందడం లేదు. సొంతంగా వ్యవసాయ భూమి లేకుండా, వాస్తవముగా వ్యవసాయం చేయని ఇతర భూయజమానులపై పూర్తిగా ఆధారపడి ఉన్న ఈ సాగుదారులు వ్యవసాయం చేయుటలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారు పంటరుణం ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమా మొదలైన వాటిని పొందడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగినట్లైతే, వారు ఎంత మాత్రమూ వ్యవసాయ భూములలో వ్యవసాయాన్ని కొనసాగించలేరు. మరియు ఇది ప్రత్యక్షముగా వ్యవసాయ రంగములోనూ మరియు పరోక్షముగా అన్ని ఇతర రంగములలోనూ తీవ్రమైన విపత్తుకు దారితీస్తుంది.

సాగుదారులు ఎదుర్కొంటున్న పై అడ్డంకులను నివారించడానికి గాను మరియు భూయజమానులు సొంతముగా కలిగిఉన్న భూములపై వారికి గల హక్కు గురించి వారిలో విశ్వాసము కలిగించడానికి గాను, భూమి కరారుపై భూయజమాని హక్కుకు భంగము కలుగకుండా పంట సాగుదారుల హక్కుల కార్డును సమకూర్చుతూ రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము లేదా సహకార సొసైటీ లేదా షెడ్యూల్డ్ బ్యాంకు లేదా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము యాజమాన్యం వహించి, నియంత్రించి లేదా నిర్వహించిన ఇతర ఆర్థిక సంస్థల నుండి పంట రుణాన్ని మరియు భూయజమానితో పదకొండు నెలల కాలావధికి కరారుపై తీసుకొన్న వ్యవసాయ భూమిపై సాగుదారుకు ఆయా సమయములలో ప్రభుత్వముచే కల్పించబడిన పంట బీమా, పంట నష్టాలపై నష్టపరిహారము ఇన్‌పుట్ సబ్సిడి లేదా ఏవేని ఇతర ప్రయోజనములు లేదా సదుపాయములను పొందడానికి మరియు అందుకు సంబంధించిన మరియు ఆనుషంగికమైన విషయముల కొరకు ఒక చట్టమును చేయవలసిన అవసరమున్నది.

పిల్లి సుభాష్ చంద్ర బోస్,<br>ఉప ముఖ్యమంత్రి<br>రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు, 2019 ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పిల్లి సుభాష్ చంద్ర బోస్,
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.